త్రిబుల్ ఐటీ విద్యార్థినికి రూ.2వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని నూర్ బాషా ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ, అనంతపురం పట్టనానికి చెందిన త్రిబుల్ ఐటీ విద్యార్థినికి గున్నూర్ కౌసర్‌కు రూ.20 వేలు ఆర్థిక సహాయం చేశారు.పట్టణంలో నివసిస్తున్న కనుముక్కల హబీబుల్లా రెండవ కుమార్తెకు ఈ విద్యా సంవత్సరంలో కడప జిల్లా ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ కాలేజీలో సీటు వచ్చింది. ఆ కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి సరిగా లేదని ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ కు తెలియజేయగా, సంస్థ వ్యవస్థాపికులు నంద్యాల ఖాసీంవలి స్పందించి రూ.20 వేలు బ్యాంక్ ద్వారా వారికి సంస్థ సభ్యురాలు నాగూర్ బి చేతులు మీదుగా విద్యార్థిని అకౌంట్ లో జమ చేశారు. ఈ సందర్భంగా ఖాసీంవలి (మాస్టర్) మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పేదలను ఆదుకోని వారికి తగిన సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

బొమ్మిరెడ్డిపల్లిలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం బొమ్మిరెడ్డి పల్లి పంచాయతీలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేశారు. బొమ్మిరెడ్డి పల్లి పంచాయతీ పరిధిలోని రాగిమానిపల్లి, గుండ్లపాలెం, బొమ్మిరెడ్డి పల్లి గ్రామాలలోని రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కనిగిరి మండలం ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,వైస్ ఎంపీపీ తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ,సర్పంచ్ నాగేందర్ రెడ్డిలు,ఎండిఓ మల్లికార్జున రావు,సచివాలయం కన్వీనర్స్,గృహసారథులు,వైస్సార్సీపీ నాయకులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల టంగుటూరు నందు సరోజ్ సేవ ఫౌండేషన్ వారు విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు నల్లూరి వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి దేశ భవిష్యత్తు తరగతి నాలుగు గోడల మధ్యలో తీర్చిదిద్ద బడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సరోజ్ సేవా ఫౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాతల చేతులు మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు సుమారుగా 1000 నోట్ బుక్స్‌ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సరోజ్ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు మరియు కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చిడిపోతు వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటసుబ్బయ్య, కారుమంచి సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ బి.నారాయణరావు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులను బడిలో చేర్పించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : దివ్యాంగ విద్యార్థులను బడిలో చేర్పించాలని యర్రగొండపాలెం ఎంఈఓ పి.ఆంజనేయులు అన్నారు. స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా బుధవారం పెద్దబోయలపల్లి, చిన్న బోయాలపల్లి, గ్రామాలను ఆయన సందర్శించి బడిమానేసిన 6మంది విద్యార్థులను జడ్పీహెచ్ ఎస్ బోయలపల్లిలో చేర్చడమైనది. వారిలో ముగ్గురు వికలాంగులు కూడా ఉన్నారని ఆయన తెలిపారు. ఎంఇఓ వారిన ఇళ్లకు వెళ్లి బడిలో చేరడం వల్ల అమ్మఒడి ద్వారా 15వేలు, జేవికే వస్తువులు, గుడ్లు చిక్కిలు లాంటి పౌష్టిక ఆహారం, ప్రయాణ ఖర్చులు, పరికరాలు లాంటి ఉపయోగాలు వివరించి తల్లిదండ్రులను ఒప్పించి బడిలో చేర్చడమైనది. దివ్యాంగా విద్యార్థులకు అడ్మిషన్ నిరాకరించరాదు అని ఎచ్ఎమ్ నీ కోరారు. అనంతరము బోయలపల్లి సచివాలయాన్ని సందర్శించి వాలంటీర్ ల ఎడ్యుకేషన్ సర్వే వివరాలు తెలుసుకొని ఇళ్ళు దగ్గర ఉండే విద్యార్థులను పాటశాలలో చేరేవిదంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎచ్ఎమ్ హెమ్లా నాయక్, ప్రభాకర్, ప్రసాద్, శ్రీకాంత్, శ్రీను, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరము జడ్పీహెచ్ ఎస్ వైపాలెం కాంప్లెక్స్ సమావేశాలను ఎంఇఓలు ఇద్దరూ సందర్శించి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

కిరాణా షాపుల్లో తనిఖీలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలోని పలు కిరాణా షాపుల్లో బుధవారం కొలతల తూనికల శాఖ అధికారులు షేక్ రియాజ్ అహ్మద్, శ్రీనివాసులు తనిఖీలు చేసి పలు వస్తువులను సీజ్ చేశారు. తూకం తక్కువగా ఉన్న రైస్ బ్యాగులు ,ఎంఆర్పి ధర లేనివి, వస్తువు తయారుచేసిన తేదీలు లేని వస్తువులు స్వాధీనం చేసుకొని వాటిని ల్యాబ్ తరలించినట్లు అధికారులు తెలిపారు. కొలతల తూనికల శాఖ అధికారులు దుకాణాల మీద దాడులు నిర్వహిస్తుండ టంతో వాటిని గుర్తించిన ఇతర దుకాణాల యజమానులు దుకాణాలను మూసివేశారు.

కంది ఎల్ఆర్ జీ- 105తో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-కనిగిరి : ఖరీఫ్ సాగులో కంది ఎల్.ఆర్.జి 105 రకంతో అధిక దిగుబడులు సాధించవచ్చని కనిగిరి వ్యవసాయ డివిజన్ ఏడిఏ ఈ వెంకటరమణ బుధవారం అన్నారు. గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం కింద కనిగిరి సబ్ డివిజన్లో 20 యూనిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక యూనిట్ కి 20 మంది రైతులకు చొప్పున ఎకరాకు రెండు కేజీల కందులను 70% రాయితీతో పంపిణీ చేశామన్నారు. రైతులు విధిగా ఈ క్రాప్ చేయించుకోవాలని కోరారు. రెవెన్యూ, రైతు భరోసా కేంద్రం సిబ్బంది చేత జిపిఎస్ ద్వారా ఈ క్రాప్ట్ చేయించుకుంటే పంట నష్టం జరిగితే పరిహారానికి అర్హులవుతారని తెలిపారు. కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్లోని యూకలిప్టస్, మామిడి, బత్తాయి, నిమ్మ వంటి ఉద్యాన పంటలకు కూడా ఈక్రాప్ చేస్తున్నామని రైతులు విధిగా ఈ క్రాప్ చేయించుకోవాలని అన్నారు.

ఒంగోలులో కదం తొక్కిన టీడీపీ

- లోకేష్ పాదయాత్రకు అపురూప ఆదరణ
- టీడీపీని ఆశీర్వదించండి
- ఉమ్మడి ప్రకాశం జిల్లాని ఫార్మా హబ్‌గా మారుస్తాం
- ఇది పేదలకు, దోపిడీ దారుల మధ్య యుద్ధం
- జగన్ అంకుల్‌కు మాటతప్పటం, మడమ తిప్పటం రక్తంలోనే ఉంది
- బాలినేనిని జగన్ ఎందుకు మంత్రి పదవి నుండి తప్పించారో ప్రజలకు చెప్పాలి
- పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో మరింత దోపిడీ
- వేధించిన వారికి ఒక్కరినీ వదలం
- బహిరంగ సభలో నారా లోకేష్

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలోని ప్రజలు టిడిపిని ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో భారీ మెజారీటీతో గెలిపించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లాలో ఒంగోలులో యువగళం 166వ రోజు పాదయాత్రను ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజక వర్గంలో కొనసాగించారు. ఈ సందర్భంగా స్థానిక మంగమూరు రోడ్డు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ ను ఒంగోలియన్స్ పవర్ అదిరిపోయిందని కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపారు. పౌరుషం అంటే గుర్తొచ్చేది ఒంగోలు గిత్త అని అది ఇక్కడి ప్రజలలో కనిపిస్తుందన్నారు. శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం ఉన్న పుణ్య భూమి ఒంగోలు అన్నారు. ఘన చరిత్ర ఉన్న ఒంగోలు గడ్డ పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టమన్నారు.జగన్ ఈ మధ్య ప్రతి మీటింగ్ లో పేదలకి, పెత్తందార్లకి మధ్య యుద్ధం అంటున్నాడని, కానీ జరుగుతుంది పేదలకి, దోపిడీదార్లకి మధ్య యుద్ధమన్నారు. పేదలకి అండగా నిలబడుతున్న టిడిపి కి,దోపిడీదారులున్న వైసిపి కి మధ్య యుద్ధం జరుగుతుందన్నారు.చాలిచాలని రూ.200 పెన్షన్ ని రూ.2000 వేలు చేసింది,అన్న క్యాంటిన్, చంద్రన్న భీమా, పండుగ కానుకలు ఇచ్చింది చంద్రబాబు అన్నారు.సంక్షేమానికి కేర్ ఆఫ్ అడ్రస్ టిడిపి అయితే దోపిడీకి కేర్ ఆఫ్ అడ్రస్ వైసిపి అని ఎద్దేవ చేశారు. రూ.50 వేలు లోపు ఉన్న రైతు రుణాలు అన్ని ఒకే సంతకంతో మాఫీ చేసింది టిడిపి హయాంలోనే అన్నారు. జగన్ చెడ్డి వేసుకునే టైం లోనే దేశానికి సంక్షేమం పరిచయం చేసింది టిడిపి. రూ.2 కే కిలో బియ్యం, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తి లో సమాన హక్కు, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు నిర్మించింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు.జగన్ పేదలకు రూ.750 పెన్షన్ పెంచదానికి 4 ఏళ్ల 3 నెలలు పట్టింది. ఇంకా పెన్షన్ మూడు వేలు కాలేదని ఎద్దేవా చేశారు.సెంటు స్థలాల పేరుతో 7 వేల కోట్ల ప్రజాధనం లూటీ చేసింది దోపిడీదారు జగన్ అన్నారు.ఎన్నికల ముందు అందరికీ ఉచితంగా ఇళ్లు కట్టిస్తా అన్నాడు. ఇప్పుడు అప్పు చేసి ఇళ్లు కట్టకపోతే పట్టా లాక్కుంటున్నారన్నారు. దాదాపు 3 లక్షల మంది పట్టాలు వెన్నకి లాక్కున్నాడన్నారు. ఆప్షన్ 3 కింద 3.50 లక్షల ఇళ్లు ఉచితంగా కట్టి ఇస్తామన్న జగన్ కట్టిన ఇళ్లు 9,600అన్నారు. ఈ మూడున్నర లక్షల మంది పేదలు కాదా? ఎస్సి,ఎస్టీ, బిసి, మైనార్టీలు కాదా అని ప్రశ్నించారు. అమరావతి లో 6 నెలల్లో ఇళ్లు కడతా అంటున్న జగన్ నాలుగేళ్ల మూడు నెలల్లో పేదలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు ఎందుకు నిర్మించలేదన్నారు. టిడిపి హయాంలో రూరల్ హౌసింగ్ కింద కట్టిన ఇళ్లు ఎన్నో తెలుసా? రూ.12,135 కోట్లతో 10 లక్షల ఇళ్లు నిర్మించామన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఆరు లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం. 3 లక్షల ఇళ్లు నిర్మాణం 90 శాతం పూర్తి చేసాం. మిగిలిన 10 శాతం పూర్తిచెయ్యాలని చెత్త ప్రభుత్వం జగన్ ది అన్నారు. ఐదేళ్ల లో టిడిపి పేదవాళ్లకు కట్టిన ఇళ్లు కట్టాలంటే జగన్ వంద జన్మలు ఎత్తాలని ఎద్దేవా చేశారు.జగన్ అంకుల్ పాలనలో గుంతల రాజ్యం చూస్తున్నామన్నారు. చిన్న, చిన్న గుంతలు కాదు ఏకంగా లారీ పట్టేంత గుంతలు. 2020 జూలై 15 కి గుంతలు లేని రోడ్లు అని జగన్ అంకుల్ ప్రకటించారు. 2021 జూలై 15 వచ్చింది, 2022 జూలై 15 వచ్చింది, 2023 జూలై 15 కూడా వెళ్ళిపోయింది.జగన్ అంకుల్ ఒక్క గుంత పూడ్చలేదు, ఒక్క కొత్త రోడ్డు వెయ్యలేదని ధ్వజమెత్తారు.12 కిలో మీటర్ల దూరానికి కూడా జగన్ రోడ్ల గుంతలకు భయపడి హెలికాప్టర్లలో పోతున్నారని ఎద్దేవా చేశారు. పంది కి పాండ్స్ వాసన తెలుయదు, అలాగే జగన్ కి ప్రజాస్వామ్యం విలువ తెలియదన్నారు. శాసన సభ సాక్షిగా నా తల్లి భువనేశ్వరమ్మని అవమానించారు. బ్రాహ్మణిని అవమానించారు, నన్ను కూడా అనేక సార్లు అవమానించారు. ఆ రోజు జగన్ నవ్వుకున్నాడు.

భారతి రెడ్డి గురించి, జగన్ కి ఉన్న ఇద్దరి కూతుర్ల గురించి మాట్లాడాలి అంటే నిమిషం పట్టదు. వాళ్ళని విమర్శిస్తే జగన్ ఇలానే నవ్వుకుంటాడా అని ప్రశ్నించారు. టిడిపి మహిళలను గౌరవించే పార్టీ అన్నారు. జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్ అని విమర్శించారు. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్.బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుందన్నారు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కిలో టమాటో రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.100, మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒంగోలు లో తాగునీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరిస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తామన్నారు.టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ని ఫార్మా హబ్ గా తయారు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. కష్టకాలంలో టిడిపి జెండా మోసిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటానని, టిడిపి నాయకుల్ని కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరిని వదిలి పెట్టనని, ఒంగోలు లో ఉన్నా ఒరిస్సా పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తానన్నారు. జగన్ ది జైలు లైఫ్ అని, నాది కాలేజ్ లైఫ్. భయం మా బయోడేటా లో లేదు జగన్ అంకుల్ అన్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర కర్నూల్‌లోడ్డు గుండా, మంగమూరు జంక్షన్ గుండా, చర్చిసెంటర్ మీదుగా, ట్రంకురోడ్డుగుండా, గూంటూరు రోడ్డులోని విడిది వరకు సాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్,బిసి జనార్ధన్, ఉగ్ర నరశింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బయో పేరిట భారీ దోపిడీ

- రైతులను నట్టేట ముంచుతున్న ప్రైవేటు వ్యాపారులు
- షాపుల్లో కనిపించని స్టాక్ బోర్డులు
- వ్యాపారులతో కుమ్మక్కైన అధికారులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలో విచ్చలవిడిగా నకిలీ బయో క్రిమిసంహారక మందులతో ప్రైవేట్ వ్యాపారులు, రైతులను నట్టేట ముంచుతున్నరు. కనిగిరి, పామూరు, పిసిపల్లి, వెలిగండ్ల, సిఎస్పురం, హనుమంతుని పాడు మండలాల్లో నిషేధిత క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా బహిరంగంగా విక్రయాలు జరుపుతున్నారు. వ్యవసాయ అధికారులు క్రిమిసంహారక మందుల వ్యాపారులతో కుమ్మకై నామమాత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. అమాయక రైతులను ఆసరా చేసుకుని కొందరు ప్రైవేటు వ్యాపారులు రైతులుకు అధిక ధరలకు క్రిమిసంహారక మందులు విక్రయాలు చేపడుతున్నారు. రైతులకు మందులు కొనుగోలు చేసినప్పుడు రైతులకు బిల్లులు ఇవ్వకుండా వ్యాపారులు డైరీలో రాసుకొని అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం. నకిలీ క్రిమిసంహారక మందులను అరికట్ట వలసిన వ్యవసాయ శాఖ అధికారులు వ్యాపారులకు డీలర్లకు డిస్ట్రిబ్యూటర్లకు వత్తాసు పలుకుతున్నారు అనే ఆరోపణలు కనిగిరి నియోజకవర్గం వ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి. మార్కెట్లో దొరికే క్రిమిసంహారక మందులు అసలు ఏవో.. నకిలీ ఏవో తెలియక రైతులు లబోదిబో మంటున్నారు. గ్రామాల్లో ఎటువంటి లైసెన్సు లేకుండానే బయో మందులు విక్రయాలు చేపడు తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు కళ్ళ తెరిచి నాణ్యమైన క్రిమిసంహారక మందులు విక్రయించేలా చొరవ చూపాలని రైతుల కోరుతున్నారు.

ప్రజలు అప్రమత్తం

మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

స్థానికులతో మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : అకాల వర్షాల కారణంగా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి నష్టం కలవకుండా చూసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం 20వ వార్డు ఇందిరా కాలనీలో పర్యటించారు .అకాల వర్షాలు కారణంగా మంగళవారం రాత్రి విద్యుత్ స్తంభం పడిపోయి ప్రజలకు ఇబ్బందికరంగా అంతరాయం కలుగుతుందని స్థానిక ప్రజలు బుధవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కు తెలుపగా వెంటనే స్పందించి హుటాహుటిగా విద్యుత్ అధికారులను పిలిపించి పడిపోయిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి, నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రజలుకు ఇబ్బంది లేకుండా చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు అకాల వర్షాకాల దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండి పలు ప్రాంతాల్లో ఎలాంటి నష్టం కలుగకుండా చూసుకోవాలని, అందుకు మున్సిపల్ సిబ్బంది సహకారం ఎల్లవేళలా ఉంటుందని దానినీ పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి అరుణోదర్,కౌన్సిలర్ దీప,విద్యుత్ శాఖ ఏ ఈ పవన్ కుమార్,లైన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య సచివాలయం సిబ్బంది మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టీజేఆర్ 'గడప గడప'కు ప్రజాదరణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గడప గడప కార్యక్రమంకు ప్రజా ఆదరణ లభిస్తుందని ఎమ్మెల్యే టీజెఆర్ సుధాకర్ బాబు తెలిపారు. మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ, గ్రామ అధ్యక్షులు మాదాసు రాంబాబు, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, సొసైటీ అధ్యక్షుడు ఉప్పుగుండూరు శ్రీనివాస ప్రసాద్, కొంజేటి సురేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబును యువ నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా ఉప్పుగుండూరు గ్రామానికి ముఖద్వారం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభం కొసం ఎంఎల్ఏ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. మున్నంగి వెంకట్రావు అద్వర్యంలో ఉప్పుగుండూరు సచివాలయం 1 భవనం నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా సచివాలయ భవనాన్ని శాసనసభ్యులు చేతుల మీదుగా ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని సిమెంట్ రోడ్లు వేయించాలని , సైడు కాల్వలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే టీ.జె ఆర్ సుధాకర్ బాబుకు ఎస్సీ కాలనీ ప్రాంత ప్రజలు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సుధాకర్ బాబు సంబంధిత అధికారులకు వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా తీసుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. తాకిన ప్రతి గడప గడపలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పొందిన మహిళల కళ్ళల్లో ఆనందం కనిపించిందన్నారు .గ్రామంలో సిమెంట్ రోడ్లు, సైడు కాల్వలుపూర్తి చేస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటినుండి వర్షాలు సమృద్ధిగా పడుతూ వ్యవసాయానికి డోకా లేకుండా ఉందన్నారు రైతులు కూలీలు ఆనందంగా ఉండాలని దీంతోపాటుగా సంక్షేమ ఫలాలు వివిధ రూపాల్లో ప్రతి గడపను తాకడం ద్వారా గడపగడప కార్యక్రమంలో ప్రజలు పొందిన మేలును కళ్ళారా చూస్తున్నామన్నారు. రాబోయే 2024 లో తిరిగి జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అవ్వడం తధ్యమన్నారు దీంతోపాటుగా నియోజకవర్గ ప్రజల అందరి దీవెనలు మాకు కావాలని ఆయన అన్నారు . అలాగే గ్రామలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎనిగంటి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ, పరంధామ రెడ్డి, ఇనగంటి రమణారెడి, ఎంపీటీసీ తాటి అనురాధ, డైరెక్టర్లు చెన్నకేశవులు, విజయ కుమార్, మద్దిసాని రాజేష్, నల్లూరి రాజా, కందుల దానియేలు, త్రినాథ్ రెడ్డి, ప్రవీణ్, పొద శ్రీధర్, ప్రసన్నకుమార్, పెంట్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండల కేంద్రమైన వెల్లిగండ్లలో సుమారు 60 కుటుంబాల వారు పెరికి బలిజ కులస్తులు ఉండగా వారికి గత వంద సంవత్సరాల నుంచి పెరికల సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారు కానీ ప్రస్తుత తహసీల్దార్ గత 12వ తేదీ జగనన్న సురక్ష పథకంలో భాగంగా వీరు కుల ధ్రువీకరణ పత్రానికి దరఖాస్తు చేసుకోగ ఎలాంటి కారణం లేకుండా తిరస్కరించాడు దీనిపై రాష్ట్ర పెరిక సంఘ కార్పొరేషన్ చైర్మన్ గంగాభవాని బుధవారం స్థానిక వెలిగండ్లలో ఆ కుటుంబానికి సంబంధించిన వారితో సమావేశ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రాన్ని ఎలా తొలగించారని గత తహసీల్దార్ ఇవ్వగా నేడు మీరు ఎందుకు ఇవ్వరని ఆమె స్థానిక తహసీల్దార్‌కి ఫోన్ చేయగా ఎత్తకుండా కార్యాలయం నందు లేకపోవడంతో సిబ్బందిని అడగగా క్యాంప్‌కి వెళ్ళాడని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి వెలిగండ్ల పెరిక కులస్తులకు న్యాయం చేస్తానని తెలిపారు. పెరిక సంఘ చైర్మన్ రాఘవరావు ప్రధాన కార్యదర్శి నరిశెట్టి చంద్రశేఖర్ కర్నూలు జిల్లా పిరికి సంఘ అధ్యక్షులు లక్ష్మీనరసింహారావు వేదిక సంఘ జాయింట్ సెక్రెటరీ రమేష్ వెలిగండ్ల పెరిక సంఘ అధ్యక్షులు కారంపూడి కృష్ణమూర్తి పెరిక బలిజ కులస్తులు కారంపాడి శ్రీరాములు, నాగేశ్వరరావు, వెంకట్రావు, వార్డు మెంబర్ గోపాల్, పెరికబలజ సూర్య దినపత్రిక విలేఖరి చిట్టి నరసింహారావు పాల్గొన్నారు.

ఏసీ, ఫ్రిజ్ రిపేర్లకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : గ్రామీణాభివృది, స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (రూడ్ సిట్) ఆధ్వర్యంలో ఏసీ, ఫ్రిజ్ రిపైర్స్ నందు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఒంగోలు భాగ్య నగర్ నందు 2023 ఆగస్ట్ 3వ తారీకు నుండి 30 రోజులు ఉచిత శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో భోజనం, వసతి పూర్తిగా ఉచితం ప్రకాశం జిల్లాకి చెందిన పురుషులు మాత్రమే. వయస్సు 19 నుండి 45 మధ్య కలిగిన వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9573363141 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

KANIGIRI MUNICIPALITY

E-Procurement Tender Notice

Roc.No. 233/2018/GF/E1 Dt. 25.07.2023

(1) NIT No. 38/2023-24 to 45/2023-24- 8 Works (15th FC),
(2) 46/2023-24 to 54/2023-24-9 Works (GGMP) &
(3) 55/2023-24 to 57/2023-24 & 37/2023-24 (General Fund) - 4 Works

15th FC Grant Rs. 36.62 Lakhs, Gadapa Gadapaku Mana Prabhutvam (GGMP) Rs. 47.37 Laksh & General Fund Rs. 47.10 Lakhs Total : Rs. 131.09 Lakshs

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurment.gov.in officer inviting bids Commissioner, Kanigiri Municipality Kannigiri, Andhra Pradesh.
Ph: 9440418982

Commissioner
Kanigiri Municipality

ఎమ్మెల్యే టీజేఆర్‌కు సొంత పార్టీ నుంచే వ్యతిరేకత

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో సొంత పార్టీ నాయకులు నుండే నిరసన సెగ తగిలింది. మండలంలోని అతిపెద్ద రాజకీయ చైతన్యం కలిగిన గ్రామయిన ఉప్పుగుండూరులో బుధవారం అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలు విచిత్రంగా కనిపించాయి. ఓవైపు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్ బాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించి కొనసాగిస్తుండగా అదే పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కార్యక్రమాన్ని బహిష్కరించి ఆయన తీరును నిరసిస్తూ నాయకులు మహిళా కార్యకర్తలు సైతం నల్ల బ్యాడ్జీలు జండాలు ఫ్లకార్డులు పార్టీ జెండాలను పట్టుకొని వైయస్సార్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం కొనసాగించారు .వివరాల్లోకెళితే గత కొద్దిరోజుల నుంచి ఉప్పుగుండూరులో నిర్వహించ తలపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎట్టకేలకు ఈనెల 26 నుండి ప్రారంభం కాగా ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఉప్పుగుండూరు పరబీడు కాలనీలో నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిసాని నాగేశ్వరరావు ఇమ్మిశెట్టి బాలకృష్ణ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనలేదు ఎమ్మెల్యే సుధాకర్ బాబు నిజమైన పార్టీ నాయకులు కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నాడని భుజాలపై జెండాలు మోసిన వారికి అవమానాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నల్ల జెండాలు ఫ్లకార్డులు పార్టీ జెండాలు చేతబట్టి దిన్నె మీదనున్న వైయస్సార్ విగ్రహం వద్ద నుండి బస్టాండ్ సెంటర్లోని వైయస్సార్ విగ్రహం వద్దకు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే సుధాకర్ బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గడచిన ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి స్థానికుడు కాకపోయినప్పటికిని సుధాకర్ బాబును ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామన్నారు అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ అభివృద్ధి నాయకులు కార్యకర్తల సంక్షేమాన్ని గుర్తిస్తాడని ఎంతో ఆశగా ఎదురు చూశామన్నారు. కానీ ఎమ్మెల్యే అయిన సుధాకర్ బాబు సొంత పార్టీ నాయకుల పట్టించుకోకపోగా ఎన్నికల సమయంలో ఆయనకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని తెచ్చి పక్కన కూర్చోబెట్టు కున్నాడన్నారు. నిజాయితీ కలిగిన పార్టీ నాయకులు కార్యకర్తలను మరింత అణగదొక్కే ప్రయత్నం చేశాడన్నారు ఇదేమి అన్యాయం అని అడిగితే పార్టీ కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించడం జరిగిందన్నారు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పార్టీ సిద్ధాంతాలను ఏమాత్రం పట్టించుకోకుండా పార్టీ మనుగడకే ముప్పు తీసుకొచ్చాడన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కార్యకర్తలకు సైతం జగనన్న కాలనీలో సెంటు స్థలం ఇవ్వకపోగా తనకి ఇష్టం వచ్చిన వారికి స్థలాలు కేటాయించుకోవడం జరిగిందన్నారు ఇదేమి న్యాయమని అడిగిన సొంత పార్టీ వారిపై అక్రమ కేసులు బనాయించి పైశాచికానందం పొందాడన్నారు. ఎమ్మెల్యే దిక్కుమాలిన పరిస్థితికి నిదర్శనం అన్నారు పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసులు తొలగించాలని డిమాండ్ చేశారు అర్హులైన పార్టీ కార్యకర్తలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారుకార్యక్రమంలో నంబూరు నాగయ్య, అత్తంటి వినోద్, కొలకలూరి సాంసన్, గురజాల పౌలు పాదర్తి శివ కత్తి నాగార్జున,కొలకలూరి ప్రసాదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారి సేవలో కస్తాల బాలాజీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ,మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ వారి దంపతులు కుటుంబ సమేతంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని మంగళవారం శ్రీవారిని దర్శించుకొని వేద పండితుల వద్ద ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బాలాజీ దంపతులు మాట్లాడుతూ కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు.అలానే శ్రీ వెంకటేశ్వరస్వామి దీవెనలతో రాష్ట్రంలో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా నియోజకవర్గంలో బుర్ర మధుసూదన్ యాదవ్ మళ్ళీ ఎమ్మెల్యే అధిక మెజార్టీతో మళ్లీ విజయం సాధించాలని అదేవిధంగా స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు బాలాజీ దంపతులు తెలిపారు.

పీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌ను సన్మానించిన ఎంపీటీసీ స్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఒంగోలు పీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన వై.యం.ప్రసాద్ రెడ్డి(బన్ని) తన స్వగృహం నందు మంగళవారం హనుమంతునిపాడు మండల పరిధిలోని ఉన్న నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ నారాయణస్వామి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గానికి చెందిన మాజీ జడ్పీటీసీ వై.ఎం.ప్రసాద్ రెడ్డిని ఒంగోలు పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అలానే కనిగిరి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకొని వెళ్లేందుకు కృషి చేస్తామని ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమంతపురం ఎంపీటీసీ తిరుపతిరెడ్డి,మరియు తదితర వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న పాల కేంద్రాలు పెంచాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలో జగనన్న పాల కేంద్రాలు పెంచేందుకు చర్యలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి రమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులోబుధవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమూల్ పాల కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పాల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే కుసుమ కుమారి, మండల పరిషత్ ఈవోఎస్‌విఎల్ హనుమంతరావు, హౌసింగ్ ఏఈ సిహెచ్ హనుమంతరావు, ఈవోపీఆర్డి ఈ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ - క్రాఫ్‌లో నమోదైతేనే ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లోని వ్యవసాయ రైతులు తాము వేసిన పంటలు వివరాలు ఈ క్రాప్ లో నమోదైతేనే ప్రభుత్వ పథకా లు వర్తిస్తాయని మండల ప్రత్యేక అధికారి ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్(ఒంగోలు) ఎంవి రమణ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం వీఆర్వో, విలేజ్ సర్వేయర్, వీఏ ఏ లతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులు తమ పంటలు వివరాలను వాస్తవంగా ఈ పంటల యాప్ లో నమోదు ఆధారంగానే ప్రభుత్వ పథకాలు రైతులకు అందుతాయి అన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ మాట్లాడుతూ వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు విఏఏలు సంయుక్తంగా ముందుగా సర్వే నెంబర్లు ఆధారంగా పంట పొలాలను సందర్శించి తేదీల వారీగా ప్రణాళిక తయారు చేసుకొని గ్రామస్థాయిలో రైతులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ

విశాలాంధ్ర - కర్లపాలెం : మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని డీపీవో దాసరి రాంబాబు తెలిపారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యములో కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశాల మేరకు డీఆర్డీఏ పీడీ అర్జునరావు సూచనలతో మహిళా సంఘాలకు గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో 2 లక్షల మొక్కల నాటటంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీపీవో రాంబాబు, తహశీల్దారు కేశవనారాయణ, ఈవోపీఆర్డీ ఎ.ఎలిషాబాబు పాల్గొని మొక్కల ఆవశ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్లను గ్రీన్ బాపట్ల తీర్చిదిద్దాలని హరిత బాపట్లగా రాష్ట్రములో ప్రత్యేక జిల్లాగా గుర్తింపు పొందాలనే ఉద్దేశముతో ఈ నెల 28వ తేదీన 2 లక్షల మొక్కలు నాటే కార్యక్రమము తలపెట్టినట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీలో తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం నల్లగుంట గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలు వారికి అందజేసిన పరికరాల వివరాలు ఉద్యాన శాఖ అధికారి ఆదిరెడ్డి బుధవారం మండలంలోని నల్లగుంట్ల గ్రామ పంచాయతీలో తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మొక్కల, ఎడవల్లి, గ్రామాల్లోని షేడ్ నెట్ నర్సరీలను తనిఖీ చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సరీ యాక్ట్ ప్రకారం ప్రతి ఒక్క షేడ్ నెట్ నర్సరీ తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకొని లైసెన్సు కలిగి ఉండాలని ,లేనియెడల నర్సరీ ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా నర్సరీ మొదలు పెట్టిన వారు నర్సరీ యాక్ట్ ప్రకారం లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నర్సరీ యజమానులు మిరప విత్తనాలు, అధీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనాలని, వాటికి తగిన బిల్లులు చూపించాలని, లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నర్సరీ యజమానులు నర్సరీ యాక్ట్ ప్రకారం సీడ్స్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్, ఇన్స్పెక్షన్ రిజిస్టర్, ప్లాంట్ ప్రొటెక్షన్ రిజిస్టర్ తప్పనిసరిగా మైంటైన్ చేయాలని ఆదేశించారు. అలాగే రైతులు విత్తనం తెచ్చుకొని పోసుకున్నటువంటి వివరాలను కూడా తనిఖీ చేశారు. ఉద్యాన శాఖ కమిషనర్ మరియు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రతి ఒక్క నర్సరీ సందర్శించి లైసెన్సులను తనిఖీ చేసి ఇతర రిజిస్టర్లను తనిఖీ చేసి తగులు సూచనలు చేస్తున్నామని తెలిపారు. రైతు సోదరులు కూడా మిరప నారుకునేటప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని లైసెన్సు ఉన్న నర్సరీలలో మాత్రమే నారు కొనుక్కోవాలని సూచించారు.

ప్రాణ త్యాగానికి ప్రతీక మొహర్రం

ప్రారంభమైన మొహరం వేడుకలు

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రాణత్యాగానికి ప్రతీక అయిన మొహరం వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. ముస్లిం క్యాలెండర్ ప్రకారం వారి మొదటి నెల మొహరం 9వ రోజులు వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. మొదటిరోజు బుధవారం మొదటి షరీగత్తు, గురువారం ఖాళీ రోజు, శుక్రవారం రెండవ ష రి గత్తు, శనివారం ఖత్తల్ వేడుకలతో మొహరం వేడుకలు పూర్తవుతాయి. ఇప్పటికే మండలంలోని తూర్పు గంగవరం, సోమవరప్పాడు, మాధవరం, రామభద్రాపురం, రజానగరం, నాగం బొట్ల వారి పాలెం, బొద్ది కూరపాడు తదితర గ్రామాలలో పీర్ల చావడీలను అందంగా అలంకరించి పీర్లను అందంగా నిలబెట్టి ఉత్సవాలకు సిద్ధం చేశారు. బుధవారం భక్తుల భక్తి శ్రద్ధల మధ్య నైవేధ్యాలు సమర్పించి, డప్పు వాయిద్యాలతో దేవతలకు సమర్పించి తమ కోరికలు తీర్చాలని భక్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా ముస్లింలు, హిందువులు అందరూ నైవేద్యాలు సమర్పించి పరమత సహనాన్ని చాటుకుంటూ ప్రాణత్యాగానికి గుర్తుగా ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో పిల్లల సంక్షేమంపై దృష్టిపెట్టాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రభుత్వ వసతి గృహాల్లో వసతుల కల్పనతోపాటు అందులోని పిల్లలకు మెరుగైన విద్య అందేలా సహాయ సంక్షేమ అధికారులు మరింత శ్రద్ధ పెట్టి పర్యవేక్షించాలని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. వివిధ శాఖలలోని సహాయ సంక్షేమ అధికారులకు కేటాయించే హాస్టళ్ల పరిధిని రాష్ట్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించ నున్న నేపథ్యంలో అన్ని సంక్షేమ శాఖలపై బుధవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. పునర్వ్యవస్థీకరణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్ వివరించారు. ఒకే ప్రాంతంలోని వివిధ శాఖల సంక్షేమ హాస్టళ్లపై పర్యవేక్షణ కోసం ఆయా శాఖల వారీగా సహాయ సంక్షేమ అధికారులు ఇప్పటి వరకు ఉన్నారని, ఇకపై క్లస్టర్ పద్ధతిలో కేటాయించే ప్రాంతంలోని అన్ని సంక్షేమ శాఖల హాస్టళ్లను, విద్యా సంస్థలను ఒకే సహాయ సంక్షేమ అధికారి పర్యవేక్షించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వివిధ శాఖలలోని సహాయ సంక్షేమ అధికారులను ఒక ఏడాది పాటు ఈ విధంగా ప్రభుత్వం సర్దుబాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ పద్ధతిలో క్లస్టర్ (మూడు మండలాలు)కు ఒకే సహాయ సంక్షేమ అధికారి ఉండి తన పరిధిలోని హాస్టళ్లు, విద్యా సంస్థలలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని వివరించారు. కేటాయించిన అధికార పరిధిలోకి వచ్చే గురుకుల పాఠశాలలు సహా అన్ని సంక్షేమ శాఖలలోని అన్ని సంస్థలకు ఈ సహాయ సంక్షేమ అధికారులే డి.డి.ఓ.లుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఇదేమీ సంక్షేమ శాఖల విలీనం కాదనీ, సంబంధిత శాఖల ప్రస్తుత సర్వీసు రూల్స్, అపాయింటింగ్ అథారిటీ, డిసిప్లీనరీ అథారిటీ విషయంలో ఎలాంటి మార్పులు ఉండవని చెప్పారు. ఈ విషయాలపై ఇప్పటికే సంబంధిత శాఖల సహాయ సంక్షేమ అధికారులకు అవగాహన కూడా కల్పించామన్నారు. ఈ సర్దుబాటుకు సంబంధించిన తుది ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే విడుదల చేయనున్నదని తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ సహాయ సంక్షేమ అధికారులకు కేటాయించే వసతి గృహములు. పాఠశాలలు, కళాశాలలను తనిఖీ చేసి నిబంధనల మేరకు విద్యార్థులకు సదుపాయాలు, విద్యాబోధన అందే విధంగా చూడాలని స్పష్టం చేశారు. హాస్టళ్లలో చేరుతున్న పేద విద్యార్థులకు వసతి మాత్రమే కాకుండా మెరుగైన విద్య అందించి వారిని అభివృద్ధి పథంలో నడిపించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. సహాయ సంక్షేమ అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. రెగ్యులర్ విద్యా సంస్థలను, హాస్టళ్లను తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, బి.సి. సంక్షేమ అధికారి అంజల, సంక్షేమమ అధికారులు పాల్గొన్నారు.

వీడని వర్షం...ప్రజలు అవస్థలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో గత నాలుగు రోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని విధులు, రోడ్లు, ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి.దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పంట పొలాలలో వర్షపు నీరు నిలవడంతో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభం కావటంతో గ్రామాలలో రైతులు తమ పొలాల్లో వేసిన నారుమడులు నీట మునగడంతో నారుమడులు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నిజాంపట్నం మండలంలో బుధవారం 35.6 మీ.మీ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.అధికారులు జారీ చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో నిజాంపట్నం హార్బర్ లో బోటులు అన్ని బొడ్డుకు చేరాయి. సముద్ర తీరంలో గంటకు 45 -65 కిలోమీటర్ల వేగంతో తీవ్రమైన గాలులతో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

దర్శికి చేరిన సాగర్ జలాలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి జిల్లా ప్రజల త్రాగు నీటి అవసరాలు కోసం విడుదల చేసిన సాగర్ జలాలు బుధవారం దర్శి కి చేరాయి. ఈ నేల 20వ తేదీన సాగర్ జల శాయం నుంచి అధికారులు నీటిని విడుదల చేశారు. ఇటీవల దర్శి లో జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. దర్శి, కురిచేడు మండల లలోని ఎస్. ఎ. పి ట్యాంక్ లో నీరు అడగాంటాయని, రంగు మారిపోయాయని, తాగు నీరు వాసనా వస్తునందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్, స్థానిక యం. ఎల్. ఎ మద్ది శెట్టి వేణు గోపాల్ దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు. అనంతరం జిల్లా అధికారులు తో కలెక్టర్, యం. ఎల్. ఎ సమావేశం నిర్వహించారు. విషయాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి కలెక్టర్, యం. ఎల్. ఎ తీసుకెళ్లారు. ప్రజలకు, మూగ జీవలకు త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని పలు మార్లు ప్రజలు అధికారులు దృష్టి కి తీసుకెళ్లారు. బుగ్గా వాగు నుంచి శనివారం విడుదల కాగా బుధవారం దర్శి కి చేరాయి.ఒంగోలు బ్రాంచ్ కాలువ కు 738క్యూసెక్కు లు నీటిని వదిలారు. కాలువలో 6.9అడుగుల లోతు నీరు ప్రవహిస్తున్నది. ఈ నీరు తాగు నీటి చెరువు లు నింపు కోవటానికి మాత్రేమేనని సాగు నీటికి కాదని డిఈ అక్బర్ బాషా తెలిపారు. కాలువలోకి నీరు రావటంతో సందర్శకులు తిలకించి ఫోటోలు దిగారు.

తప్పిపోయిన యువకుడు

విశాలాంధ్ర-దర్శి : దర్శి లంకోజన రోడ్డులో బాలుడు తప్పి పొయిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది లింగాల నాగరాజు వయసు 19 సంవత్సరములు 23తేదీ ఉదయం 10 గంటల నుండి కనిపించడం లేదని తెలిపారు. లంకోజి పల్లి రోడ్డులో కేశవులు దగ్గర సన్నాయిమేళం నేర్చుకుంటున్నాడు. సదరు వ్యక్తి యొక్క సమాచారం తెలియ జేయాలన్నారు.

ఉపాధ్యాయులు అధునాతన బోధనా పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉపాధ్యాయులు అధునాతన బోధనా పద్ధతులు పాటించి పిల్లలకు బోధన చేయడం వల్ల విద్యార్థులు చక్కగా రాణిస్తారని సీఎస్‌పురం ఎంఈఓ జె ప్రసాదరావు తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు పాఠశాలను ఆయన సందర్శించి స్మార్ట్ టీవీ తరగతి గదిని పరిశీలించారు. విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్, ఉపాధ్యాయులు ఎల్ ఆంతోనీ, జెయస్ ఆనంద్ బాబు పాల్గొన్నారు.

ఓర్వలేకే ఎమ్మెల్యేపై ఆరోపణలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీలు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు ఎమ్మెల్యే కోన రఘుపతిపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ నాయకులు తెలిపారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు వడ్డిముక్కల డేవిడ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి తగ్గట్టు అభివృద్ధి చేస్తుంటే కడుపు మంటతో ప్రతిపక్ష పార్టీలు మాట్లాడుతున్నారన్నారు.

వలంటీర్ చేతిలో డిజిటల్ అసిస్టెంట్ లాగిన్?

మరో వలంటీర్ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన నిర్వాహకం

విశాలాంధ్ర-పీసీపల్లి : వలంటీర్‌కి ఓ డిజిటల్ అసిస్టెంట్ తన లాగిన్‌ను ఇచ్చేసి తాను సెలవులో ఉన్నప్పటికీ ఇతర ప్రాంతాలలో లాగిన్ ఉపయోగించి ప్రభుత్వ పథకాలు నమోదు చేయించిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని పెద అలవలపాడు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ అసిస్టెంట్ అదే సచివాలయంలో వలంటీర్‌గా పని చేస్తున్న ఒకరికి తన లాగిన్ ఇచ్చి తను సెలవుల్లో ఉన్నప్పటికీ లాగిన్‌ను ఉపయోగించి ఇతర నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు నమోదు చేయించాడు. ఈతతంగం అదే సచివాలయంలో పనిచేస్తున్న ఓ వలంటీర్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేశాడు. సచివాలయంలో విధులు సరిగా నిర్వర్తించడం లేదని ఏ పని అడిగిన వాయిదాలు వేస్తూ సరైన సమాధానం చెప్పటం లేదని వివిధ పనులపై సచివాలయాలకు వచ్చే ప్రజలను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివిధ పనుల నిమిత్తం దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు సచివాలయం వద్దకు వచ్చినప్పుడు వారికి పనులు చేయకుండా సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేపించటం అతని అలవాటుగా మారిందని ఫిర్యాదు చేశారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఐదుసార్లు ఇదేవిధంగా లాగిన్‌ను వలంటీర్‌కు ఇచ్చి ముఖ్యమైన వారి పనులు మాత్రమే చేసినట్లు సమాచారం. దీంతో ఎంపీడీవో బుధవారం పెద అలవలపాడు సచివాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో డిజిటల్ అసిస్టెంట్‌ను మందనించినట్లు సమాచారం. నీ లాగిన్‌ను ఓ వలంటీర్ కు ఎలా ఇచ్చావు అంటూ ఎంపీడీవో డిజిటల్ అసిస్టెంట్‌ను ప్రశ్నించగా పని భారం ఎక్కువైందని అందువల్లనే తన లాగిన్‌ను వలంటీర్‌కి ఇచ్చానని డిజిటల్ అసిస్టెంట్ సమాధానం చెప్పగా అక్కడ అధికారులు అవాక్కయ్యారు. నీ లాగిన్ ఇతరులకు ఇస్తే ఏదైనా సమస్య వస్తే ఎవరు బాధ్యులు అంటూ మరోసారి ఇలా జరిగితే చర్యలు తప్పవు అని డిజిటల్ అసిస్టెంట్‌ను ఎంపీడీవో మందలించినట్లు సమాచారం.

27న బీసీ చర్చ వేదికను జయప్రదం చేయండి

దూదేకుల మస్తానయ్య పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : సమాజంలో అణు గారిన బలహీన వర్గాలను అభ్యున్నతి వైపు తీసుకెళ్లే క్రమంలో ఈ నెల 27వ తేది గురువారం సాయంత్రం 4 గంటలకు ఒంగోలు నగరంలో ఏ1 కన్వెన్షన్ హాల్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధ్వర్యంలో జరుగు బిసి చర్చ వేదికకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రాష్ట్ర తెలుగదేశం పార్టీ టీ ఎన్ టీ యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీ దూదేకుల మస్తానయ్య బుదవారం ఒక ప్రకటనలో బలహీన వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజక వర్గ టిడిపి ఇంచార్జీ కందుల నారాయణరెడ్డి అధ్వర్యంలో మార్కాపురం నియోజక వర్గం నుండి ఈ చర్చ వేదిక కార్యక్రమానికి పార్టీలకు, వర్గాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈ చర్చ వేదిక లో బిసి లు స్వయం సమృద్ధి సాధించేందుకు, ఆర్థిక జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అలాగే రాజకీయంగా మరింత ఉన్నత స్థితికి చేరుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయనున్నట్లు అయన తెలిపారు. స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగదేశం పార్టీ ద్వారానే బిసిలకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందని, ఆనంతరం చంద్రబాబు హయాంలో అది దేశ స్థాయికి విస్తరించిందని మస్తానయ్య గుర్తు చేశారు.

ఓటర్లకు అవగాహన కల్పించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఓటర్ల తీసివేతలపై కొత్త ఓటర్లపై బుధవారం ఓటర్లకుకు అవగాహన కల్పించారు. ఇందులోభాగంగ మండలంలోని చెంచు గిరిజన గుడాలైన, తుమ్మల బయలు ,చింతల మర్రిపాలెం, గూడల లోని ఇంటింటికి తిరిగి, గ్రామాలు తిరిగి బూతు ఇంచార్జీలకు గ్రామ పార్టీ అధ్యక్షులు అవగాహన తెలియపరచి ఓటరు తీసివేతలు కొత్త ఓట్లు చేర్చటం గురించి, తెలుగుదేశం పార్టీ దోర్నాల మండల పార్టీ అధ్యక్షుడు ఏరువ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో వివరించటం జరిగింది .ఈ కార్యక్రమంలో షేక్ మాబు, యూనిట్ ఇంచార్జీలు ఈదర మల్లయ్య, సోమెపల్లి శేఖర్ బాబు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గూండరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, షేక్ మౌలాలి, వెంకటయ్య, బూతు ఇంచార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ సమావేశం

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ టిడిపి విస్తృత స్థాయి సమావేశం గురువారం జరుగుతుంది అని టిడిపి నాయకులు తెలిపారు. అద్దంకి రోడ్డు లోగల శ్రీ శ్రీనివాస పద్మావతి కల్యాణ మండపం లో 9గంటలకు జరుగుతుందన్నారు. యువగళం పాదయాత్ర పై సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ యం. ఎల్. ఎ బి. సి జనార్ధన్ రెడ్డి, పశ్చిమ రాయల సీమ పట్టా భద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డి పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు,, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి జిల్లా నాయకులు, మాజీ ఎమెల్యేలు పాల్గొంటారని టిడిపి కార్యాలయం ప్రతినిధి కోటి తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

జయహో బీసీ సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నేడు జరిగే జయహెూ బీసీ సదస్సు కార్యక్రమానికి హనుమంతునిపాడు మండలం నుండి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేయాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల బీసీసెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ యాదవ్ తెలిపారు. వారు మాట్లాడుతూ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నేడు ఒంగోలు పట్టణంలోని గుంటూరు రోడ్ లోని మధ్యాహనం 3 గంటలకు ఏవన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా బీసీ సాధికార కులాల సమ్మేళనం ఉద్దేశించి జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రసంగిస్తారు కాబట్టి ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరయ్యి విజయవంతం చేయాలని కోరారు.అలానే ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ ఉదయం కనిగిరి పట్టణంలోనే ఉన్న అమరావతి గ్రౌండ్ వద్దకు రావాలని తెలియజేశారు.

ఖరీఫ్‌పై శిక్షణ

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులో 2023 ఖరీఫ్ పంట కాలమునకు సంబంధించి బుధవారం శిక్షణా కార్యక్రమము జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమము నందు, వీఆర్ఓ, సర్వేయర్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు. మండల మండల తహసీల్దార్ సంజీవరావు మాట్లాడుతూ పంట నమోదును ఎలాంటి తప్పులు లేకుండా పంట వేసిన రైతులు అందరిని పంట నమోదు చేయలియాని, సర్వే నంబర్ గుర్తింపునకు గ్రామ సర్వేయర్‌లు తెలియజేయాలి అని అలాగే వీఆర్ఓ, సర్వే నంబర్ ఏ రైతు ఆధీనంలో ఉన్నదో సూచించాలన్నారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ద్వారా ఆ సర్వే నంబర్‌లో ఉన్న పంటను నమోదు చేయాలి అని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శ్రీమతి జి స్వర్ణలత మాట్లాడుతూ కౌలు రైతులలు కూడా పంట నమోదు చేయాలి అని ప్రతి కౌలు రైతుకు కౌలు ధ్రువ పత్రం ద్వారా ఇప్పించి పంట నమోదు చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ వాణీ పాల్గొన్నారు.